క్లుప్తంగా

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం



తాటాకింటికి మంటలు అంటుకున్న దృశ్యం

ద్వారకాతిరుమల: పి.కన్నాపురం పంచాయతీ చిన్న ఎగ్గేపురం గ్రామంలో బుధవారం ఉదయం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక తాటాకిల్లు దగ్ధమైంది. ఈ ప్రమాదంలో సుమారు రూ.6 లక్షల మేర ఆస్తి నష్టం సంభవించినట్టు బాధిత కటుంబ సభ్యులు తెలిపారు. వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన గుంపుల భూషణం, కుటుంబ సభ్యులు ఉదయం చర్చికి వెళ్లారు. ఆ సమయంలో ఇంట్లో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ సంభవించి అకస్మాత్తుగా ఇంటికి నిప్పంటుకుంది. గ్రామస్తులంతా కలసి మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించారు. భీమడోలు అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను అదుపు చేశారు. ఈ ప్రమాదంలో రూ. 2 లక్షల నగదు, 5 కాసుల బంగారం, రెండు ఫ్రిజ్‌లు, రెండు గ్యాస్ పొయ్యిలు, మంచాలు, సీలింగ్ ఫ్యాన్లు, ఇతర వస్తువులు పూర్తిగా కాలి బూడిదైనట్టు బాధితులు తెలిపారు. మొత్తం రూ.6 లక్షల వరకు నష్టం వాటిల్లినట్టు చెప్పారు.

ప్రత్యేక అబ్జర్వర్‌కు అభినందనలు



ప్రత్యేక అబ్జర్వర్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేస్తున్న సూర్యతేజ

బుట్టాయగూడెం: తమిళనాడు డిజాస్టర్ మేనేజ్‌మెంట్ డైరెక్టర్ (ఐఏఎస్) ఎస్ఏ శ్రీరామన్‌ను బుధవారం ఏలూరులో పోలవరం ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యతేజ మర్యాదపూర్వకంగా కలిశారు. కైకలూరు, నూజివీడు, చింతలపూడి, పోలవరం నియోజకవర్గాల ప్రత్యేక అబ్జర్వర్‌గా నియమితులైన శ్రీరామన్‌కు సూర్యతేజ పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు.

ఇంటర్నేషనల్ చెస్ పోటీలకు సాత్విక్ వర్మ ఎంపిక



సాత్విక్ వర్మను అభినందిస్తున్న దృశ్యం

జంగారెడ్డిగూడెం: అండర్–11 బాలుర విభాగంలో జంగారెడ్డిగూడెంకు చెందిన క్రీడాకారుడు చిన్నారి పెన్మెత్స సాత్విక్ వర్మ ఇంటర్నేషనల్ చెస్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈమేరకు బుధవారం జంగారెడ్డిగూడెం దివ్యాస్ మాస్టర్స్ చెస్ అకాడమీలో అభినందన కార్యక్రమం నిర్వహించారు. కోచ్ ఎ.సరళాదేవి మాట్లాడుతూ ఏలూరులో జరిగిన జిల్లా స్థాయి ఓపెన్ చెస్ పోటీలలో సాత్విక్ వర్మ విజయం సాధించి త్వరలో విజయవాడలో జరిగే ఇంటర్నేషనల్ ఓపెన్ ఫిడే రేటింగ్ చెస్ టోర్నమెంట్‌కు ఎంపికైనట్లు తెలిపారు. రోటరీ సభ్యులు ఎ.చంద్రశేఖర్, జె.ఉమా వెంకటేష్, కేఎస్ఆర్ కల్చరల్ అండ్ ఛారిటబుల్ ట్రస్ట్ కార్యదర్శి టి.రామకృష్ణ తదితరులు సాత్విక్ వర్మను అభినందించారు.

నూకాలమ్మ ఆలయంలో 62వ చండీహోమం



ఆలయంలో నిర్వహిస్తున్న చండీహోమం

జంగారెడ్డిగూడెం: పట్టణంలోని నూకాలమ్మ ఆలయంలో చైత్రపౌర్ణమి సందర్భంగా చండీహోమం నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ రాజాన సత్యనారాయణ పర్యవేక్షణలో అర్చకులు మనోజ్‌శర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించి, అనంతరం చండీహోమం నిర్వహించారు. ఉభయదారులుగా వ్యవహరించిన దంపతులకు అమ్మవారి శేషవస్త్రాన్ని, రూపక పటాన్ని ఇచ్చి వేద ఆశీర్వాదంతో ఘనంగా సత్కరించారు. ఆధ్యాత్మికవేత్త కనుపర్తి లక్ష్మీ నరసింహ ధనకుమార్ ఆధ్యాత్మిక ప్రవచనం చేశారు. హరే శ్రీనివాస శ్రీఅభయాంజనేయ కోలాట భక్త బృందం చింతామణి, తాడేపల్లి ఉమాదేవి ఆధ్వర్యంలో కోలాటం నిర్వహించారు.

విద్యార్థికి అభినందనలు

జంగారెడ్డిగూడెం రూరల్: పదో తరగతి ఫలితాల్లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ మార్కులు సాధించడం అభినందనీయమని లక్కవరం సొసైటీ చైర్మన్ దల్లి నాగేశ్వరరావు అన్నారు. లక్కవరం జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థి కూరాకుల సిరి 556 మార్కులతో మండలంలో ప్రథమ స్థానం సాధించడంపై అభినందించారు. సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్ దల్లి గాంధీరెడ్డి, వార్డు సభ్యులు ప్రసాద్ రెడ్డి సిరికి దుశ్శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా సిరికి ఆగస్టు 15న రూ.5,116 నగదు అందిస్తామని తెలిపారు.

అట్టహాసంగా రాజ్యలక్ష్మి నామినేషన్





కన్నాపురంలో గజమాలతో బాలరాజు, రాజ్యలక్ష్మి, సునీల్‌కుమార్‌లకు స్వాగతం పలుకుతున్న దృశ్యం, నామినేషన్ సందర్భంగా సంప్రదాయ నృత్యాలు చేస్తున్న గిరిజనులు

కొయ్యలగూడెం: పోలవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ కార్యక్రమం బుధవారం అట్టహాసంగా జరిగింది. ఈమేరకు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు ఆధ్వర్యంలో పదిహేను కిలోమీటర్ల మేర నిర్వహించిన ర్యాలీ కార్యక్రమంలో వేలాదిమంది పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కన్నాపురం గణేష్ సెంటర్లో భారీ గజమాలతో రాజ్యలక్ష్మి బాలరాజు దంపతులకు, అదే విధంగా ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్, నియోజకవర్గ ఇన్‌చార్జి జెట్టి గురునాథరావుకు నాయకులు ఘన స్వాగతం పలికారు. నేతలు కన్నాపురం వినాయకుడి ఆలయం వద్ద సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. అర్చకులు, పాస్టర్లు, ఇమామ్‌లు రాజ్యలక్ష్మి బాలరాజు దంపతులను, సునీల్ కుమార్‌ను ఆశీర్వదించారు. పొంగుటూరు సర్పంచ్ పసుపులేటి రాంబాబు, సరిపల్లి పీఏసీఎస్ అధ్యక్షురాలు మందపాటి శ్రీదేవి, సచివాలయాల మండల కన్వీనర్ నూకల రాము, పట్టణ కన్వీనర్ శంకు కొండ, కన్నాపురం పీఏసీఎస్ అధ్యక్షుడు కొండపల్లి శివాజీ, డాక్టర్ ఉందుర్తి శ్రీను, కాటుబోయిన సురేష్ ఆధ్వర్యంలో ర్యాలీకి సంబంధించిన కార్యక్రమాలు నిర్వహించారు.

108కి సైడ్ ఇచ్చి

తెల్లం రాజ్యలక్ష్మి ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ కార్యక్రమానికి వెళుతున్న సమయంలో కన్నాపురం మెయిన్ సెంటర్లో తీవ్ర ట్రాఫిక్ జామ్ నెలకొంది. అదే సమయంలో 108 వాహనం చిక్కు కోవడం గమనించిన ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ వెంటనే కాన్వాయ్‌లోని తన వాహనం నుంచి దిగి పార్టీ శ్రేణులతో కలిసి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిస్తూ 108 వాహనం వెంటనే గమ్యస్థానానికి వెళ్లడంలో సహకరించారు.

కేఆర్‌పురం తరలిన నేతలు

పోలవరం రూరల్: పోలవరం వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి బుధవారం పోలవరం మండలం నుంచి భారీ స్థాయిలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ర్యాలీగా తరలివెళ్లారు. ఎంపీపీ సుంకర వెంకటరెడ్డి, పార్టీ మండల కన్వీనర్ బుగ్గా మురళీకృష్ణ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంతో జై జగన్, జైజై జగన్ అంటూ నినదిస్తూ తరలివెళ్లారు. పోలవరం ఎమ్మెల్యేగా తెల్లం రాజ్యలక్ష్మిని, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్‌యాదవ్‌ను గెలిపించుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషిచేయాలని పిలుపునిచ్చారు.

కుక్కునూరు: వైఎస్సార్‌సీపీ పోలవరం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి కుక్కునూరు మండలంలోని 15 పంచాయతీల పరిధిలోని వైఎస్సార్‌సీపీ కార్యకర్తలు, నాయకులు భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా కార్యకర్తలు బాణసంచా కాల్చుతూ, సిద్ధం ప్లకార్డులు ప్రదర్శించారు. వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు కుచ్చర్లపాటి ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు భారీస్థాయిలో నామినేషన్ కార్యక్రమానికి ర్యాలీగా వెళ్లారు.

వైఎస్సార్ సీపీ విజయదుందుభి మోగించడం ఖాయం

టి.నరసాపురం: పోలవరం నియోజకవర్గంలో వైఎస్సార్ సీపీ విజయదుంధుభి మోగించడం ఖాయమని జెడ్పీటీసీ సామంతపూడి బాల సూర్యనారాయణరాజు, పార్టీ మండల కన్వీనర్ శ్రీనురాజు ధీమా వ్యక్తం చేశారు. కేఆర్‌పురం ఐటీడీఏలో పోలవరం అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ కార్యక్రమానికి టి.నరసాపురం మండలం నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

ఉత్సాహంగా నామినేషన్ ర్యాలీ..

బుట్టాయగూడెం: వైఎస్సార్‌సీపీ అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ సందర్భంగా ఏర్పాటు చేసిన ర్యాలీ హోరెత్తింది. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు స్వగ్రామం దుద్దుకూరు నుంచి శివాలయం వరకూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక శివాలయంలో ప్రత్యేక పూజలు చేసిన అనంతరం బుట్టాయగూడెం, జీలుగుమిల్లి, వేలేరుపాడు, కుక్కునూరు, పోలవరం, కొయ్యలగూడెం, టి. నర్సాపురం మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో శివాలయం నుంచి కేఆర్‌పురం ఐటీడీఏ వరకూ భారీ ర్యాలీ చేశారు. ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులతో పాటు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్ కుమార్, పార్టీ పోలవరం నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు ప్రచార రథంపై ఎక్కగా భారీ గజమాల వేసి ర్యాలీ ప్రారంభించారు. అక్కడి నుంచి కంసాలికుంట, నందాపురం, ఎస్ఆర్ పాలెం, కండ్రికగూడెం, కన్నాపురం, కేఆర్‌పురం వరకూ ర్యాలీ ఉత్సాహంగా జరిగింది. అడుగడుగునా మహిళలు హారతులు పట్టి పూలు చల్లుతూ జై జగన్ నినాదాలు చేశారు. అదేవిధంగా నాయకులు, కార్యకర్తలు తీన్మార్ డప్పులకు ఉత్సాహంగా డ్యాన్స్‌లు చేశారు. సుమారు 5000 ద్విచక్ర వాహనాలు, 1000 కార్లు, 500 టాటా మ్యాజిక్‌లతో ర్యాలీ ఘనంగా నిర్వహించారు. సుమారు 5 కిలోమీటర్ల వరకూ వైఎస్సార్‌సీపీ జెండా రెపరెపలతో రహదారి కిక్కిరిసిపోయింది. అలాగే ఈ ర్యాలీలో గిరిజన సాంప్రదాయ డోలుకొయ్య నృత్య కళాకారులు లయబద్ధంగా నృత్యాలు చేసి అందరినీ అలరించారు. ఈ ర్యాలీలో 7 మండలాలకు చెందిన ఎంపీపీలు, జెడ్పీటీసీలు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

కృతజ్ఞతలు తెలిపిన బాలరాజు దంపతులు

నామినేషన్ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేసిన పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, అభ్యర్థి రాజ్యలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఇదే ఉత్సాహంతో పార్టీ విజయం సాధించే వరకూ అందరూ సమష్టిగా కృషి చేయాలని వారు కోరారు.



నామినేషన్ సందర్భంగా శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బాలరాజు, రాజ్యలక్ష్మి దంపతులు



రాజ్యలక్ష్మి నామినేషన్‌కు కుక్కునూరు నుంచి తరలివెళుతున్న వైఎస్సార్‌సీపీ శ్రేణులు



పోలవరం నుంచి ఐటీడీఏకు ర్యాలీగా వెళుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు

సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యం

- వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు
- రేచర్ల, యర్రగుంటపల్లిలో ప్రచారం



రేచర్లలో రోడ్ షో నిర్వహిస్తున్న వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు



యర్రగుంటపల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న విజయరాజు, పార్టీ శ్రేణులు

చింతలపూడి: చింతలపూడి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోను అభివృద్ధి చేసి చూపిస్తానని వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు ఓటర్లను అభ్యర్థించారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. బుధవారం మండలంలోని రేచర్ల, కొమ్ముగూడెం గ్రామాల్లో సర్పంచ్ కె శివరామకృష్ణ ఆధ్వర్యంలో విస్తృతంగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ సీపీ కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహిచారు. ప్రచారంలో విజయరాజు మాట్లాడుతూ ఎన్నికల తరువాత ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేయడం ఖాయమన్నారు. సంక్షేమ పథకాల అమలు జగన్‌కే సాధ్యమని, ఆయన్ను తిరిగి అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మహిళలపైనే ఉందని అన్నారు. సచివాలయ వ్యవస్థ, వలంటర్ల ద్వారా సేవలు, అమ్మ ఒడి పథకం, డ్వాక్రా రుణాల రద్దు, ఆరోగ్యశ్రీ, 108, 104 లను జగన్ సమర్థవంతంగా అమలు చేసి చూపించారని వివరించారు. చింతలపూడి ఎత్తిపోతల పథకం పూర్తిచేసి నియోజకవర్గంలో రైతులకు సాగునీరు అందించడానికి కృషి చేస్తానని చెప్పారు. అసెంబ్లీ అభ్యర్థి విజయరాజు నిర్వహించిన బైక్ ర్యాలీకి ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చింది. రోడ్‌షోలో జెడ్పీటీసీ ఎం.నీరజా సుధాకర్, ఎంపీపీ డా బి.రాంబాబు నాయక్, సర్పంచ్ కె.శివరామకృష్ణ, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు టి వెంకట్రామిరెడ్డి, రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శి కె దినేష్‌రెడ్డి, పార్టీ రాష్ట్ర ట్రేడ్ యూనియన్ కార్యదర్శి ఎం ఇమ్మానియేలు, మాజీ ఏఎంసీ చైర్మన్ బొడ్డు వెంకటేశ్వరరావు, వైఎస్సార్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి గంధం చంటి, పార్టీ పట్టణ కన్వీనర్ కొప్పుల నాగేశ్వరరావు, పట్టణ బూత్ కమిటీల కన్వీనర్ వెంపా కృష్ణ, జి.రాజేష్‌నాయుడు, ఎస్.కాంతారావు, మిరియాల దిలీప్, ఎస్.దుర్గారావు, నరేంద్రరాజు, టి రాజు, గుత్తా మాధవరావు, అడపా వెంకటప్పయ్య, పెనుగొండ శివరామకృష్ణ, చింతా గోపాలకృష్ణ, గాజుల ముత్యాలరావు, నరుకుళ్ళ ఉమ కార్యకర్తలు పాల్గొన్నారు.

మీకు అందుబాటులో ఉంటా..

చింతలపూడి: నేను మీ బిడ్డను, మీకు అందుబాటులో ఉంటా, మీ సమస్యలన్నీ పరిష్కరిస్తా అంటూ వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కంభం విజయరాజు యర్రగుంటపల్లి గ్రామంలో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ప్రజలనుంచి సమస్యలను తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి తగిన హామీలిస్తూ ఓట్లు అభ్యర్థించారు. ప్రచారంలో విజయరాజుకు ప్రజలు అడుగడుగునా బ్రహ్మరథం పట్టారు. కార్యకర్తలు, నాయకులు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్ని మోసపూరిత మాటలతో మోసపుచ్చే పార్టీలను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండే వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్ తుల్లిమిల్లి రాణి, జెడ్పీటీసీ మొలుగుమాటి నీరజా సుధాకర్, మండల సచివాలయాల కన్వీనర్ ఎం రాంబాబు, పార్టీ నాయకులు టి చిన్న కుటుంబరావు, అలవాల ఖాదర్‌బాబురెడ్డి, భరత్‌రెడ్డి, సీతారామిరెడ్డి సాదరబోయిన శ్రీనివాసరావు, జి రాజేష్‌నాయుడు, గోలి చంద్రశేఖర్‌రెడ్డి, రామరాజు నాయక్ పాల్గొన్నారు.

సత్యసాయిబాబా వర్ధంతి

కొయ్యలగూడెం: పుట్టపర్తి సాయిబాబా 13వ వర్ధంతి కార్యక్రమం బుధవారం నిర్వహించారు. కొయ్యలగూడెంలోని సత్యసాయి బాబా మందిరంలో సత్యసాయి పీఠానికి, ఆయన చిత్రపటానికి పూల తోరణాలతో అలంకరించి నివాళులు అర్పించారు. భక్తులు మౌన ప్రార్థనలు నిర్వహించగా శ్రీ సత్య సాయి బాబా సేవ మందిరం నిర్వాహకులు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించారు. యర్రంపేట, కన్నాయిగూడెం, బయ్యన్నగూడెం, కన్నాపురం, గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

ట్రాక్టర్ ఢీకొన్న ఘటనపై కేసు నమోదు

జంగారెడ్డిగూడెం: ట్రాక్టర్ ఢీకొన్న ఘటనలో మోటార్‌సైక్లిస్టుకి గాయాలైన ఘటనపై కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ పీసీహెచ్ శ్రీనివాసరెడ్డి తెలిపారు. కోనసీమ జిల్లా రాజోలు మండలం బి.సావరం గ్రామానికి చెందిన కట్టా అర్జున్ జంగారెడ్డిగూడెంలో తాపీ పనిచేస్తూ జీవిస్తున్నాడు. ఈ నెల 19వ తేదీన అర్జున్ మోటార్‌సైకిల్‌పై వెళుతుండగా, ఉప్పలమెట్ట వినాయకుడి గుడి వద్ద ట్రాక్టర్ ఢీకొట్టింది. ఈ ఘటనలో అర్జున్ గాయపడ్డాడు. బాధితుడి తండ్రి కట్టా వెంకటరమణ ఫిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసినట్లు హెచ్‌సీ తెలిపారు.

ఎండు గడ్డి దగ్ధం

ద్వారకాతిరుమల: రహదారిపై వెళుతున్న గడ్డి ట్రాక్టర్‌కు విద్యుత్ వైర్లు తగలడంతో షార్ట్ సర్క్యూట్ సంభవించి గడ్డి దగ్ధమైంది. ఈ ఘటన మండలంలోని దొరసానిపాడులో బుధవారం మధ్యాహ్నం జరిగింది. గ్రామానికి చెందిన ఒక పాడి రైతు రెండు ట్రాక్టర్ల ఎండు గడ్డిని కొనుగోలు చేశాడు. ఆ గడ్డిని భీమడోలు నుంచి ద్వారకాతిరుమల మీదుగా దొరసానిపాడుకు తరలిస్తుండగా మెయిన్‌లైన్ విద్యుత్ వైర్లు గడ్డికి తగలడంతో షార్ట్ సర్క్యూట్ సంభవించి ఒక్కసారిగా మంటలు వ్యాపించాయి. స్థానికులు హుటాహుటీన మంటలను ఆర్పివేశారు. ట్రాక్టర్‌లోని గడ్డిని రోడ్డుపైకి లాగి ప్రమాద తీవ్రతను తగ్గించారు.

జగన్ పాలనలో విద్య, వైద్యరంగాలకు పెద్దపీట



జంగారెడ్డిగూడెంలో ప్రచారం చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పార్టీ నాయకులు, కార్యకర్తలు



కామవరపుకోట కొత్తూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ విజయలక్ష్మి పార్టీ శ్రేణులు



తడికలపూడిలో ప్రచారం నిర్వహిస్తున్న జెడ్పీటీసీ కడిమి రమేష్, పార్టీ శ్రేణులు

జంగారెడ్డిగూడెం: విద్య, వైద్యరంగాల అభివృద్ధి రాష్ట్రం పురోభివృద్ధికి దోహదపడుతుందని విశ్వసించి ఆయా రంగాల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి వేలాది కోట్లు వెచ్చించారని మున్సిపల్ చైర్‌పర్సన్ బత్తిన లక్ష్మి, పోలవరం నియోజకవర్గ పరిశీలకుడు జెట్టి గురునాథరావు అన్నారు. పట్టణంలోని 15వ వార్డులో బుధవారం గడపగడపకు వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు చిటికెల అచ్యుతరామయ్య ఆధ్వర్యంలో ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, పట్టణంలో జరిగిన అభివృద్ధిపై ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి కొనసాగాలంటే వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యేగా కంభం విజయరాజును, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను గెలిపించి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అండగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్లు కంచర్ల వాసవి, ముప్పిడి వీరాంజనేయులు, పార్టీ రాష్ట్ర మహిళా సెక్రెటరీ కాసర తులసి రెడ్డి, మండవల్లి విజయసారధి, కౌన్సిలర్లు అయినాల వెంకటరమణమూర్తి, పీపీఎన్ చంద్రరావు, సంకు సురేష్, నేకూరి కిషోర్, ఉగ్గం దుర్గాప్రసాద్, కంచర్ల గీత, మాజీ జెడ్పీటీసీ ముప్పిడి శ్రీను, సొసైటీ అధ్యక్షుడు కంచర్ల రవి, గోకుల పారిజాత గిరి చైర్మన్ గూడపాటి రాధాకృష్ణ, సీనియర్ నాయకులు సాగర్, బత్తిన చిన్న, చిప్పాడ వెంకన్న, కాసర బన్నీ, పాములపర్తి శ్రీను, గెద్దాడ శ్రీను, తల్లాడ శ్రీను, తల్లాడ సంజయ్, షేక్ జిలాని, మహమ్మద్ హఫీజ్, తాడేపల్లి ఉమా దేవి తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో ఇంటికే సంక్షేమ లబ్ధి

కామవరపుకోట: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి పాలనలో ఇంటికే సంక్షేమ పథకాలు అందాయని ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అన్నారు. బుధవారం కామవరపుకోటలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు. స్థానిక కొత్తూరు గ్రామంలో ఇంటింటికి వెళ్లి, ప్రభుత్వ సంక్షేమ పథకాలు వివరిస్తూ, ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మిడత రమేష్‌బాబు, సర్పంచ్ కర్రిపోతూ అనూష, ఉప సర్పంచ్ మేడూరు రంగబాబు, రాష్ట్ర ముదిరాజ్ సంఘం డైరెక్టర్ చిక్కాళ్ళ శ్రీను, వైస్ ఎంపీపీ తమ్మిశెట్టి గిరిజ, మేడంకి పద్మ, బొల్లు వెంకట సత్యనారాయణ, పోలిమెట్ల ప్రశాంత్, ఎస్‌కే కరిముల్లా, తమ్మిశెట్టి సుబ్రమణ్యం, మెరుగు బాబురావు, శ్రీను పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకురావాలి

ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్ సీపీని మళ్లీ అధికారంలోకి తీసుకొస్తేనే ప్రజలకు మేలు జరుగుతుందని జెడ్పీటీసీ కడిమి రమేష్ అన్నారు. బుధవారం మండలంలో తడికలపూడి గ్రామంలో ఇంటింటి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మళ్లీ సీఎం చేయాలని, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆయన ఓటర్లను అభ్యర్థించారు. సర్పంచ్ కొత్తపల్లి రజిని శ్రీనివాస్, ఉప సర్పంచ్ కొల విష్ణుమూర్తి, గంగుల కడియాలు, కొప్పర్తి లక్ష్మి, కొండపల్లి ధర్మరాజు మద్దుల ఆశీర్వాదం, బన దుర్గారావు, కొలుసు రాఘవేంద్ర, నిట్ట తాతేష్, ప్రొద్దుటూరు సుధీర్ పాల్గొన్నారు.

4 నామినేషన్ల దాఖలు

బుట్టాయగూడెం: పోలవరం అసెంబ్లీకి సంబంధించి బుధవారం నాలుగు నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారి ఎం.సూర్యతేజ తెలిపారు. వైఎస్సార్‌సీపీ నుంచి తెల్లం రాజ్యలక్ష్మి, తెల్లం బాలరాజు నామినేషన్లు దాఖలు చేయగా ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొవ్వాసి జగదీశ్వరి, జనసేన అభ్యర్థిగా చిర్రి బాలరాజు నామినేషన్ దాఖలు చేశారు.

వైఎస్సార్ సీపీ విజయం ఖాయం



విలేకర్లతో మాట్లాడుతున్న ఎంపీ అభ్యర్థి సునీల్‌కుమార్

బుట్టాయగూడెం: జిల్లాలోని అన్ని స్థానాలు వైఎస్సార్‌సీపీ కైవసం చేసుకోవడం ఖాయమని వైఎస్సార్ సీపీ ఏలూరు ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్ ధీమా వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం రాజ్యలక్ష్మి నామినేషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఏలూరు పార్లమెంట్ పరిధిలో ఉన్న అన్ని నియోజకవర్గాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలు అందిస్తామని అన్నారు. ముఖ్యంగా గిరిజన ప్రాంతంపై ప్రత్యేక దృష్టి పెడతామని, ఈ ప్రాంత అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేసిన నవరత్న పథకాలే వైఎస్సార్‌సీపీ విజయానికి దోహదపడతాయని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ఏలూరు పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల్లో వైఎస్సార్‌సీపీ జెండా ఎగురవేసేలా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం బాలరాజు, నియోజకవర్గ పరిశీలకులు జెట్టి గురునాథరావు, పార్టీ ఎంపీపీలు, జెడ్పీటీసీలు, సర్పంచ్‌లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

విర్డ్‌లో ముగిసిన ఆర్థోపెడిక్ స్పెషల్ క్యాంప్



విర్డ్ ఆస్పత్రిలో విజయవంతంగా శస్త్రచికిత్సలు నిర్వహించిన వైద్యులు, సిబ్బంది

ద్వారకాతిరుమల: స్థానిక విర్డ్ ఆస్పత్రిలో ఈనెల 21 న ప్రారంభమైన చారిటబుల్ ఆర్థోపెడిక్ స్పెషల్ క్యాంప్ బుధవారంతో ముగిసింది. అమెరికాకు చెందిన వైద్యుడు కామినేని శ్రీనాథ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్యాంప్‌లో భుజము, మోచేయి సమస్యలతో బాధపడుతున్న 60 మంది రోగులకు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన 23 మందికి శస్త్రచికిత్సలను విజయవంతంగా జరిపారు. అలాగే ప్రమాదవశాత్తు కాళ్లు పోగొట్టుకున్న పలువురు బాధితులకు త్రీడీ ప్రింట్‌తో తయారైన అత్యాధునిక కృత్రిమ అవయవాలను అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనాథ్‌ను ఆస్పత్రి ట్రస్టు చైర్మన్ ఎస్వీ సుధాకరరావు ప్రత్యేకంగా అభినందించారు. ఈ క్యాంప్‌లో రోగులకు సేవలందించిన వారిలో ట్రస్టు సభ్యులు ఐవీఆర్ సుధాకరరావు, వి.నారాయణమూర్తి, వైద్యులు భవ్యచంద్, హమీద్, బాలాజీ, విహారి, పీవీ నాగేంద్రబాబు, సింధు, కె.శ్రీనివాస్, ఎల్లోరా పార్వతి, గాయత్రి, ఏవో ఉదయశ్రీ తదితరులు ఉన్నారు.

ప్రకటన

T.V.N.వాసుదేవరావు అడ్వకేట్